

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 20-04-2025 | సంపుటి - 22 | సంచిక - 355 | రూ : 4 | పేజీలు: 8





## స్లాట్‌తో రిజిస్ట్రేషన్

- రాష్ట్రమంతా అమలుకు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రణాళిక
- పైలట్ ప్రాజెక్టులో మంచి ఫలితాలు రావడమే కారణం
- ఒక కార్యాలయంలో రోజుకు 48 లావాదేవీలు పూర్తి

**హైదరాబాద్:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పైలట్ ప్రాజెక్టుగా అమలుచేస్తున్న స్లాట్ విధానం మంచి ఫలితాలను ఇస్తోందని అధికారులు అంచనాకు వచ్చారు. గతంలో దస్తావేజులు తీసుకుని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, కావాల్సిన ఆధారాలన్నీ పరిశీలించుకుంటే రిజిస్ట్రేషన్ ఎప్పుడనేది తేలేది కాదు. ఫలనా రోజున రావాలని అధికారులు చెబితే చెట్ల కిందనో.. కార్యాలయం ముందో గంటలకొద్దీ వేచి చూడాల్సి వచ్చేది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ విధానం ఇందుకు భిన్నం. ఒకసారి ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకుంటే కంప్యూటర్ కేటాయించిన సమయానికి వెళితే లావాదేవీ పూర్తవుతోంది. అందుకే వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 122 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని

తరువాయి 2లో

### యువతకు జపాన్‌లో

## ఉద్యోగావకాశాలు

- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో రెండు సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందం
- రాష్ట్ర అభివృద్ధికి జపాన్‌లోని తెలంగాణ వాసులు ముందుకు రావాలి
- సొంతూరు అభివృద్ధి చేసుకుంటే ఆ ఆనందమే వేరు
- జపాన్ తెలుగు సమాఖ్య సమావేశంలో ముఖ్యమంత్రి పిలుపు



2లో




### 22న...

## ఇంటర్ ఫలితాలు

**హైదరాబాద్:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాలు మంగళవారం వెల్లడికానున్నాయి. ఆ రోజు ఇంటర్ బోర్డు కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేస్తారని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 9.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. www.tgbie.cgg.gov.in అనే ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌తోపాటు www.eenadu.net, www.eenadupratibha.net ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చని కార్యదర్శి సూచించారు.



### అయోధ్యలో ఆలయ ప్రదక్షిణకు

## అతిపెద్ద సొరంగ మార్గం

- భక్తుల రద్దీని నివారించేందుకే

**భారత్:** అయోధ్యలో రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలను మరింత సులభతరం చేయడానికి 80 మీటర్ల పొడవున్న ఓ సొరంగాన్ని సిద్ధం చేశారు. ప్రదక్షిణ చేసుకునే భక్తులు, ఆలయానికి

తరువాయి 2లో

### నాలుగున్నరేళ్లలో అల్లోపతి

## ఔషధాల నుంచి బయటపడ్డా

- మితాహారం, సరైన నిద్రతో ఎంతో మేలు: అమిత్ షా



## గాజా గజగజ..

- 48 గంటల్లో 90 మంది మృతి

2లో






## మెగా డీఎస్సీ ప్రకటన నేడే

- ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో సమాచారం
- 'ఎక్స్'లో షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి లోకేశ్
- రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

**అమరావతి:** మెగా డీఎస్సీ2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం విడుదల చేయనుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది. మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం 'ఎక్స్' ద్వారా విడుదల చేశారు. 'ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ కల సాకారమవుతోంది. మ్యానిఫెస్టోలోని కీలక

తరువాయి 2లో

## 75 ఏళ్ల..

### నవయువ నాయకుడు

- 15 ఏళ్లు సీఎంగా.. 15 ఏళ్లు ప్రతిపక్షనేతగా ప్రస్థానం
- తెలుగు రాష్ట్రాల అభివృద్ధిపై చెరగని సంతకం
- దార్శనికత, సాంకేతికత మేళవించిన నేత
- నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం



2లో

### హైదరాబాద్ ఎమ్మెల్సీ

## పోలింగ్‌కు దూరం

- భారాస ప్రజాప్రతినిధులకు విప్ జారీ చేస్తాం
- నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం
- పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు భారాస దూరంగా ఉంటుందని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. పోలింగ్‌ను బహిష్కరిస్తామని.. ఎవరూ హాజరు కావొద్దంటూ పార్టీ తరఫున విప్ కూడా జారీ చేస్తామని వెల్లడించారు. ఎవరైనా ధిక్కరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తమకు బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో నిలపలేదన్నారు. భారాస రజతోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్లు, నగరం నుంచి జన

తరువాయి 2లో



# యువతకు జపాన్‌లో ఉద్యోగావకాశాలు

హైదరాబాద్ : తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలతో హెల్త్ కేర్‌తో పాటు ఇతర రంగాల్లోనూ సహకారం విస్తరించనుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం శనివారం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో తొలుత చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులకు జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతోంది. టామ్‌కామ్‌తో ప్రస్తుతం పనిచేస్తున్న రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ. రానున్న 12 ఏళ్లలో ఈ రెండు సంస్థలు దాదాపు 500 మందికి జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. ఆరోగ్యరంగంలో 200, ఇంజినీరింగ్‌లో 100, ఆతిథ్యరంగంలో 100, నిర్మాణరంగంలో 100 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

*** డైపోర్టుతో ఆటోమొబైల్ పరిశ్రమ విస్తరణ**

రానున్న రోజుల్లో హైదరాబాద్... అభివృద్ధిలో టోక్యో, న్యూయార్క్, లండన్‌తో పోటీ పడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అమరావతి, బెంగళూరు, ఢిల్లీ, చెన్నై పోటీ కానేకాదని స్పష్టం చేశారు. సొంతూరు అభివృద్ధి చేసుకుంటే ఆ ఆనందమే వేరుగా ఉంటుందని, తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలంగాణ ప్రజలు పాలుపంచుకోవాలని కోరారు. అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. జపాన్‌లోని టోక్యో తరహాలో మూసీ నదీ తీర ప్రాజెక్టు అమలు చేస్తామంటే భాజపా, భారాస అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. జపాన్ పర్యటన సందర్భంగా శనివారం టోక్యోలో జపాన్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు వెలుగుల పండగ సంబరాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

*** ఢిల్లీలో కాలుష్య సంక్షోభం...**

"టోక్యోలో కాలుష్యం లేదు. కాలుష్యంతో ఢిల్లీలో సంస్థలు, కార్యాలయాలు మూతపడుతున్నాయి. ఢిల్లీ నగరమే సంక్షోభంలోకి వెళ్తోంది. హైదరాబాద్‌ను ఆ స్థితికి రానీయం. అందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. నీళ్లు, సంస్కృతి ఉన్నచోట అభివృద్ధి, నాగరికత ఉంటుంది. నాలాల ఆక్రమణలు తొలగించాలి. చెరువుల్ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు. చెరువు మధ్యలో కట్టిన నిర్మాణాలను తొలగించకుంటే ప్రకృతి క్షమించదు. టోక్యో, అమెరికా, లండన్, సియోల్‌లలో రివర్‌ఫ్రంట్‌లను పరిశీలించాం. నరేంద్రమోదీ గుజరాత్‌లో సబర్మతి, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగానదీతీర ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఇప్పుడు ఢిల్లీలో యమునానదీ ప్రాజెక్టు చేపడతామంటున్నారు. కానీ హైదరాబాద్‌లో మూసీ నదీ తీర ప్రాజెక్టు చేస్తామంటే భాజపా, భారాస అడ్డుకుంటున్నాయి" అని సీఎం తెలిపారు.

*** రెండు సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందం**

తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రెండు జపనీస్ సంస్థలు ముందుకు వచ్చాయి. హెల్త్‌కేర్, నర్సింగ్, ఇంజినీరింగ్ టెక్నాలజీ, ఆతిథ్య, నిర్మాణ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తెలంగాణ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ(టామ్‌కామ్)తో ఇవి ఒప్పందం చేసుకున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా ఈటెర్న్(టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్), రాజ్‌గ్రూప్ సంస్థల ప్రతినిధులతో సీఎం నేతృత్వంలోని అధికారులు చర్చలు జరిపారు. టెర్న్‌గ్రూప్ సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, స్కిల్డ్‌వర్కర్ రంగాల్లో అంతర్జాతీయ నియామకాలు చేపడుతోంది. రాజ్‌గ్రూప్ జపాన్‌లోని నర్సింగ్‌కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్‌తో పాటు టామ్‌కామ్‌తో కలిసి పనిచేసింది. కొత్త ఒప్పందంలో ఆరోగ్య, ఆరోగ్యేతర రంగాల్లోనూ సహకారాన్ని అందించనుంది. ఈ రెండు కంపెనీలు రానున్న రెండేళ్లలో తెలంగాణ యువతకు జపాన్‌లో దాదాపు 500 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. హెల్త్‌కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజినీరింగ్ రంగం (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)లో 100 ఉద్యోగాలు, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం(సివిల్ ఇంజినీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ)లో 100 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

## మెగా డీఎస్సీ ప్రకటన నేడే...

(మొదటిపేజీ తరువాయి)

హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఆదివారం ఉదయం 10 గంటలకు విడుదల కానుంది. అంకితభావం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం ద్వారా పాఠశాలలు, కమ్యూనిటీల సాధికారతలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు. ఓర్పు, పట్టుదలతో ఎదురుచూసిన ఔత్సాహికులందరికీ ఆల్‌ది బెస్ట్' అని లోకేశ్ పోస్టు చేశారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచనున్నట్లు డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు.

**రాష్ట్ర స్థాయిలో 259.. జోనల్ స్థాయిలో 2వేల పోస్టులు**

మెగా డీఎస్సీలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపడతారు. బధిర, అంధుల పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599, స్కూల్ అసిస్టెంట్లు 7,487, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు రెండు కలిపి 14,088 పోస్టులున్నాయి. రాష్ట్ర స్థాయి పోస్టులు 259. జోన్1లో 400, జోన్2లో 348, జోన్3లో 570, జోన్4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉండగా.. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్రస్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి. ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు వస్తేనే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్2 మార్కులు లెక్కిస్తారు. ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వెయిటేజీ 20 శాతం ఉంటుంది.

## అయోధ్యలో ఆలయ ప్రదక్షిణకు అతిపెద్ద సొరంగ మార్గం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే వారి మధ్య రద్దీ తలెత్తకుండా ఆలయానికి తూర్పు భాగంలో నేల మట్టానికి దాదాపు 15 అడుగుల దిగువన 80 మీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించారు. ఈ సొరంగం గుండా ఒకేసారి 1.5 లక్షల మంది భక్తులు ఆలయ ప్రదక్షిణ చేయడానికి వీలు కలుగుతుంది. దేశంలో ఆలయ ప్రదక్షిణ కోసం నిర్మించిన అతి పెద్ద సొరంగం ఇదేనని అధికారులు చెబుతున్నారు. భక్తుల రద్దీని సులభంగా నివారించేలా సొరంగాన్ని రూపొందించామని ఎల్‌అండ్‌టీ ప్రాజెక్ట్ మేనేజర్ వినోద్ మెహతా తెలిపారు. ఈ సొరంగం ఆలయంలో ప్రవేశించేవారికి, ప్రదక్షిణ చేసేవారికి మధ్య రద్దీని నివారించడంలో సహాయపడుతుందని చెప్పారు. ప్రదక్షిణ కోసం 800 మీటర్ల పొడవైన గోడను నిర్మించే ప్రాజెక్టులో సొరంగం ఓ భాగమని వెల్లడించారు. అక్టోబరు నాటికి సొరంగం పనులు 100 శాతం పూర్తవుతాయని తెలిపారు.

## గాజా గజగజ..

(మొదటిపేజీ తరువాయి)

డెయిర్ అల్‌బలా: గాజాలో మరణమృదంగం మోగుతూనే ఉంది. గడచిన 48 గంటల్లో ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో 90 మంది మృతి చెందారని గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. మరోవైపు తమ అధీనంలో బందీగా ఉన్న అమెరికాఇజ్రాయెల్ పౌరుడు ఎడాన్ అలెగ్జాండర్‌కు సంబంధించి హమాస్ కీలక ప్రకటన చేసింది. అలెగ్జాండర్ ఎక్కడున్నాడో, ఎలా ఉన్నాడో తమకు తెలియదని పేర్కొంది. అతనికి కాపలాగా నియమించిన గార్డు చనిపోయి కనిపించాడని పేర్కొంది.

# స్లాట్‌తో రిజిస్ట్రేషన్

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయాలని ఆ శాఖ భావిస్తోంది. ఈమేరకు ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు అమలవుతున్న 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించిన లావాదేవీలను, ఎదురవుతున్న అవాంతరాలను, సాంకేతికపరమైన అంశాలను ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు.

**మూడు జిల్లాల పరిధిలో షిఫ్ట్‌ల విధానం**

రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల రిజిస్ట్రార్ల పరిధిలో షిఫ్ట్ విధానం అమలు చేసే ప్రణాళికలు ఉన్నాయి. ఈ మూడు జిల్లాల పరిధిలోని చాలా కార్యాలయాలకు రోజుకు సగటున 100 డాక్యుమెంట్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక సబ్ రిజిస్ట్రార్‌కు 48 స్లాట్లు కేటాయిస్తుండగా ఎక్కువ సంఖ్యలో డాక్యుమెంట్లు వచ్చే కార్యాలయాలకు అదనపు సిబ్బందిని కేటాయించాలని భావిస్తున్నారు.

- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి ఎనిమిది వరకు మరో షిఫ్ట్‌ను అమలు చేయడం ద్వారా పనిభారం తగ్గించడంతోపాటు ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయొచ్చన్న ఆలోచనతో ఉన్నారు.
- ప్రస్తుతం చంపాపేట, సరూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏకీకృత విధానం విజయవంతంగా నడుస్తోంది. వీటిల్లో ఎక్కడ రద్దీ తక్కువగా ఉంటే అక్కడికి స్లాట్ బదలాయింపు ఆటోమేటిక్‌గా జరుగుతోంది. ఇదే విధానాన్ని ఫరూఖ్‌నగర్ షాద్‌నగర్, సంగారెడ్డిపటాన్‌చెరుఅమీన్‌పూర్, కుత్బుల్లాపూర్‌బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ అమలు చేయాలన్న ప్రణాళిక ఉంది.
- భూభారతి తరహాలో ఈస్లాట్ విధానాన్ని సైతం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తేవడం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం, సేవల్లో వేగం పెరుగుతుందని రెవెన్యూ శాఖ భావిస్తోంది.

**కొత్త కార్యాలయాల నిర్మాణానికి కసరత్తు**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖను బలోపేతం చేయడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ముందుగా మౌలిక సౌకర్యాల కల్పనను ప్రారంభించింది. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా 38 సొంత, 106 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఏటా అద్దె రూపంలోనే రూ.4.32 కోట్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో వీలైనంత త్వరగా సొంత భవనాలను నిర్మించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యం విధించారు. దాంతో ఇప్పటివరకు 56 కార్యాలయాలకు భూముల కేటాయింపు పూర్తయింది. శామీర్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చింది.

## 75 ఏళ్ల నవయువ నాయకుడు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు అంటేనే దార్శనికతకు మారుపేరు. దూరదృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారు.. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు.. అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిది. 1995, 1999, 2014, 2024.. ఇలా సంవత్సరాలు గడిచిపోతుండొచ్చు కానీ, ఎప్పటికప్పుడు ఎలా ఆలోచించాలో అలా తనను తాను మార్చుకుంటారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది, విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టం చేసిన రాజకీయ, పాలనా దురంధరుడు. 75 ఏళ్లు నిండి.. 76వ ఏట అడుగు పెడుతున్నా నవ యువకుడిలా పని చేయగల సత్తా ఆయన సొంతం. తాజాగా జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏకంగా 14 గంటల పాటు సమావేశం నిర్వహించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన శక్తిమంతుడు! దేశ రాజకీయ యవనికపై చెరగని సంతకం.. నారా చంద్రబాబునాయుడు!

**నాడు సైబరాబాద్.. నేడు అమరావతి**

ఆధునిక హైదరాబాద్ రూపశిల్పిగా చంద్రబాబు అప్పటి విజన్ ఇప్పుడు ఆ నగరాన్ని విశ్వవేదికపై నిలబెట్టింది. ఆధునిక ప్రపంచపు అధునాతన నగరంగా సైబరాబాద్ రూపుదిద్దుకుంది. విజన్ 2020 పేరుతో ఆయన భవిష్యత్తును ముందే ఊహించారు. అమెరికా వీధుల్లో 14 రోజుల పాటు ఫైళ్లు పట్టుకుని తిరిగారు. 1998లోనే హైటెక్ సిటీని ప్రారంభించారు. నాలెడ్జ్ ఎకానమీ రూపకల్పనకు అడుగులు వేశారు. ఔటర్ రింగు రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపకల్పనకు కృషి చేశారు. అనేక ఐటీ కంపెనీలను ఆహ్వానించి, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారు. అనేక వేల మంది తెలుగు విద్యార్థులకు ఐటీ ఉద్యోగాలు వచ్చేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలే కీలకం. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రమయింది. ప్రజలు ఆ అనుభవజ్ఞుడికే రాజధాని నిర్మించే అవకాశం ఇచ్చారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులున్న రాష్ట్రంలో అమరావతి రాజధానికి చంద్రబాబు కొత్త ఆలోచనలు చేశారు. భూసేకరణ కష్టతరమైన పరిస్థితుల్లో భూసమీకరణ అనే కొత్త మంత్రాన్ని జపించారు. ఒకటీ రెండూ కాదు ఏకంగా 30 వేల ఎకరాల భూముల్ని ఇచ్చేందుకు రైతులే ముందుకు వచ్చారు.

## 75 ఏళ్ల నవయువ నాయకుడు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు అంటేనే దార్శనికతకు మారుపేరు. దూరదృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారు.. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు.. అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిది. 1995, 1999, 2014, 2024.. ఇలా సంవత్సరాలు గడిచిపోతుండొచ్చు కానీ, ఎప్పటికప్పుడు ఎలా ఆలోచించాలో అలా తనను తాను మార్చుకుంటారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది, విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టం చేసిన రాజకీయ, పాలనా దురంధరుడు. 75 ఏళ్లు నిండి.. 76వ ఏట అడుగు పెడుతున్నా నవ యువకుడిలా పని చేయగల సత్తా ఆయన సొంతం. తాజాగా జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏకంగా 14 గంటల పాటు సమావేశం నిర్వహించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన శక్తిమంతుడు! దేశ రాజకీయ యవనికపై చెరగని సంతకం.. నారా చంద్రబాబునాయుడు!

**నాడు సైబరాబాద్.. నేడు అమరావతి**

ఆధునిక హైదరాబాద్ రూపశిల్పిగా చంద్రబాబు అప్పటి విజన్ ఇప్పుడు ఆ నగరాన్ని విశ్వవేదికపై నిలబెట్టింది. ఆధునిక ప్రపంచపు అధునాతన నగరంగా సైబరాబాద్ రూపుదిద్దుకుంది. విజన్ 2020 పేరుతో ఆయన భవిష్యత్తును ముందే ఊహించారు. అమెరికా వీధుల్లో 14 రోజుల పాటు ఫైళ్లు పట్టుకుని తిరిగారు. 1998లోనే హైటెక్ సిటీని ప్రారంభించారు. నాలెడ్జ్ ఎకానమీ రూపకల్పనకు అడుగులు వేశారు. ఔటర్ రింగు రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపకల్పనకు కృషి చేశారు. అనేక ఐటీ కంపెనీలను ఆహ్వానించి, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారు. అనేక వేల మంది తెలుగు విద్యార్థులకు ఐటీ ఉద్యోగాలు వచ్చేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలే కీలకం.

ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రమయింది. ప్రజలు ఆ అనుభవజ్ఞుడికే రాజధాని నిర్మించే అవకాశం ఇచ్చారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులున్న రాష్ట్రంలో అమరావతి రాజధానికి చంద్రబాబు కొత్త ఆలోచనలు చేశారు. భూసేకరణ కష్టతరమైన పరిస్థితుల్లో భూసమీకరణ అనే కొత్త మంత్రాన్ని జపించారు. ఒకటీ రెండూ కాదు ఏకంగా 30 వేల ఎకరాల భూముల్ని ఇచ్చేందుకు రైతులే ముందుకు వచ్చారు. ఆధునిక జీవన, నిర్మాణ శైలితో ఈ నగరంతో పాటు నవ నగరాలు సమ్మిళితమయ్యేలా అమరావతికి ఆయన రూపకల్పన చేశారు. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు అమరావతి నిర్మించే బాధ్యత చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి అప్పజెప్పారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే టెండర్లు పిలిచి మే 2న ప్రధాని మోదీతో పునర్నిర్మాణ పనులకు జెండా ఊపిస్తున్నారు.

**విపత్తు నిర్వహణలో మేటి!**

విస్తృత కోస్తా తీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు విపత్తులు పరిపాటి. పెను తుపానులు ఎన్నోసార్లు చుట్టుముట్టాయి. కోనసీమ ఉప్పెన సమయంలో అక్కడే ఉండి పరిస్థితులను చక్కదిద్దిన నాయకుడు చంద్రబాబు. హుద్‌హుద్ పెను తుపాను విశాఖను నిలువునా వణికిస్తే.. కొద్ది గంటల్లోనే అక్కడికి చేరుకుని రాత్రికి రాత్రే దగ్గరుండి సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. అక్కడే బస్సులోనే ఉండి ఆ నగరాన్ని చక్కదిద్ది తిరిగి రాజధాని నగరానికి వచ్చారు. విపత్తు నిర్వహణ సంస్థను బలోపేతం చేసి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా తీర్చిదిద్దారు.

## హైదరాబాద్ ఎమ్మెల్సీ పోలింగ్‌కు దూరం

(మొదటిపేజీ తరువాయి)

సమీకరణపై గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నేతలతో శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎల్కతుర్తి సభకు జంట నగరాల నుంచి భారీగా తరలిరావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అక్టోబరులో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందన్నారు.

**17 నెలల్లో గ్రాఫ్ బాగా పెరిగింది..**

"17 నెలల్లో భారాస గ్రాఫ్ బాగా పెరిగింది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తుపానులా గెలుపు తథ్యం. గ్రేటర్ పరిధిలోని ఖైరతాబాద్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్లలో ఉప ఎన్నికలు రావడం పక్కా. గ్రేటర్‌లో కాంగ్రెస్, భాజపా కంటే భారాస బలంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్న ఇంటి జోలికి వెళ్లని హైడ్రా.. పేదల ఇళ్లను మాత్రం కూలుస్తోంది. హైకోర్టు మొట్టికాయలు వేసినా తీరు మార్చుకోలేదు. హైడ్రా దెబ్బకు హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైంది. లక్షల మంది ఉపాధి కోల్పోయారు.

**రేవంత్ సర్కారుపై విచారణకు ముందుకు రాని మోదీ**

రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ భాజపా నేతలు కలలు కంటున్నారు. ఆ పార్టీకి ఎనిమిది మంది ఎంపీలున్నా కాంగ్రెస్‌పై ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. ఇద్దరు కేంద్ర మంత్రులున్నా.. ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి. హెచ్‌సీయూ భూముల తనఖాలో ఒక భాజపా ఎంపీ పాత్ర ఉందని నేనంటే.. అందరూ భుజాలు తడుముకుంటున్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జ్‌షీట్ పెట్టినా రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? మోదీ, రేవంత్‌రెడ్డిలది దృఢమైన బంధం కావడమే అందుకు కారణం. హెచ్‌సీయూ భూముల తనఖా విషయంలో ఆర్థిక అవకతవకలు జరిగాయంటూ సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక ఇచ్చింది. దానిపై స్పందించి రేవంత్‌రెడ్డి సర్కారుపై విచారణ జరపడానికి ప్రధాని మోదీ ముందుకు రావడం లేదు" అని కేటీఆర్ అన్నారు.

## నాలుగున్నరేళ్లలో అల్లోపతి ఔషధాల నుంచి బయటపడ్డా

దిల్లీ: తగినంత నిద్ర, మితాహారం, నీరు తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా తన ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకుంటున్నానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. వీటివల్ల జీవితంలో తానెంతో సాధించానని, నాలుగున్నరేళ్లలో అల్లోపతి మందులను పూర్తిగా విడనాడానని చెప్పారు. ప్రపంచ కాలేయ దినోత్సవ సందర్భంగా శనివారం దిల్లీలో 'కాలేయం, పిత్తాశయ ఆరోగ్య రక్షణ సంస్థ' (ఐఎల్‌బీఎస్) నిర్వహించిన కార్యక్రమంలో షా ప్రసంగించారు. యువత రోజుకు రెండు గంటలసేపు శారీరక శ్రమ, వ్యాయామాలు, ఆరు గంటలసేపు నిద్ర పోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందగలుగుతారని చెప్పారు. వీటిని పాటించడం ద్వారా తన పనితీరు, ఆలోచనలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో గొప్ప గుణాత్మక మార్పు వచ్చిందని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన ఉజ్వల యోజన, ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా కార్యక్రమాలు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు, మరుగుదొడ్ల ఏర్పాటుకు అమలు చేస్తున్న పథకాలు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించినవని అమిత్ షా వివరించారు. కాలేయ ఆరోగ్యంపై వ్యంగ్యచిత్రమాలికను ఆయన ప్రారంభించారు. తనను ఉద్దేశించిన కార్టూన్లు సహా వ్యంగ్య చిత్రాలన్నింటినీ తాను ఆస్వాదిస్తానని తెలిపారు.

# టార్పాలిన్లు ఇప్పించాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు నూతనంగా టార్పాలిన్లు ఇప్పించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు వివిధ గ్రామాల నుంచి రైతులు ధాన్యం తెస్తున్నారని పేర్కొన్నారు. ధాన్యం ఆరబోసిన సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ధాన్యం తడవకుండా ధాన్యపు రాశులపై కప్పడానికి సరిపడా టార్పాలిన్లు లేవని పేర్కొన్నారు. కావున చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు 1000టార్పాలిన్లు ఇప్పించి, రైతులకు ఇబ్బందులు తొలగించాలని కోరారు. అదేవిధంగా గోనె సంచులు కొరత లేకుండా సరఫరా చేయాలని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని విన్నవించారు. అంతకు ముందు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్లు గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్ లు యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు

**- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. కలిసిన ధాన్యం వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ రాగల మూడు రోజుల్లో వర్షాలు వచ్చే సూచన ఉన్నందున రైతులు జాగ్రత్త వహించాలన్నారు. తమ ధాన్యపు రాశులను టార్పలిన్లతో కప్పి, ధాన్యం తడవకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, చింతల సాయిలు, వీరమళ్ళ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఉబ్బు వెంకటయ్యను యువజన కాంగ్రెస్ మాజీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ రాజేందర్, బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు రాజీవ్ స్మారక ట్రస్ట్ అండ

**- ఎంఏ ఖయ్యూం**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యూం అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 11వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త కర్నాటి మోహన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మోహన్ కుటుంబ సభ్యులను శనివారం ప్రమర్శించారు. మోహన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజీవ్ స్మారక్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో ట్రస్ట్ సభ్యులు ఎంఏ ఖయ్యూం, నల్ల నర్సింహ్మాల చేతుల మీదుగా మోహన్ భార్య చంద్రికకు రూ.40వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ కమిటీ అధ్యక్షుడు గోశిక నర్సింహ్మా, కాంగ్రెస్ నాయకులు గోశిక వినయ్ కుమార్, గోశిక రవి, గుర్రం పాండురంగం, కడవేరు వెంకటేశం, గోశిక ప్రభాకర్, కర్నాటి శ్రీశైలం, గోశిక నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ సభకు భారీగా తరలి విజయవంతం చేద్దాం

**: నియోజకవర్గ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి**

*** గడ్డపోతారం లో మండల సమావేశం**



**జిన్నారం, ప్రజాస్ఫూర్తి 19** : బీఆర్ఎస్ నిర్వహించే భారీ సభకు నియోజకవర్గం నుండి భారీగా తరలి వెళ్లాలని పటాన్ చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశానికి జిన్నారం మండల, బొల్లారం, గడ్డపోతారం మున్సిపాలిటీల బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వీటిపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, నాయకులు వెంకటేశం గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశ్ చారి, పార్టీ యువ నాయకులు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కు ఘన సన్మానం

*** అంబేడ్కర్ జయంతి వేడుకల కన్వీనర్ మారపాక రమేష్ కుమార్**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: బాబాసాహెబ్ డా.బి. ఆర్ అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా ఎస్పీ కి, అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువ కప్పి గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహూకరించి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జే.బి. శౌరి,అంబేడ్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్,దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేడ్కర్ సెంటర్ లో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకలని నిర్వహించారని,పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఎంతో సహకరిస్తూ శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ట్రాఫిక్ ని డైవర్ట్ చేస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనీయకుండా అన్నిరకాల సహాయ సహకారాలు అందించారని,మూడు రోజుల ముందు నుండే పోలీసు వారు కమిటీ వారిని సమన్వయం చేస్తూ అంబేడ్కర్ ఉత్సవాన్ని ఘనంగా జరపడానికి ఎంతో సహకరించారని ఈ సందర్భంగా వక్తలు ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జెబీ శౌరి,కూసపాటి శ్రీనివాస్ మాదిగ,మధుసూదన్ చిన్ని,మంద హనుమంతు,హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్,సుబ్బారావు నాగేందర్ బుస్సి,చదలవాడ సూరి,మందా సాంబయ్య,గడ్డం రాజశేఖర్,అజ్మీర సురేష్ నాయక్,దాసరి సారథి,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ సభ



రాజపేట, ప్రజా స్ఫూర్తి : రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్రము స్కూల్ అసిస్టెంట్ పులిపాటి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుల పదవీ విరమణసభ శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా తపస్ అధ్యక్షులు ఆర్. ఉమ, మండల విద్యాశాఖాధికారి చందా రమేష్, టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వీరబద్రం, వేములకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యస్. కృష్ణ ప్రసాద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ టి. రేణుక, తపస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంధారపు లింగస్వామి, రాజాపేట మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కె. కిరణ్ కుమార్, తపస్ మండల ప్రధాన కార్యదర్శి సత్యానంద్, పిఆర్టియు మండల అధ్యక్షులు యస్. సుబ్బరాజు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఆర్ మధుసూధన్, డీటీఫ్ మండలాధ్యక్షులు కె. నాగరాజు, టీపీటీఫ్ మండల అధ్యక్షులు ఎ.సత్తిరెడ్డి, ఎస్ టి యు మండలాధ్యక్షులు పి. నర్సిరెడ్డి, ఎస్సీ ఎస్టీయూఎస్ మండలాధ్యక్షులు కనకయ్య, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, మాజీ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, రాజాపేట బాలికల ఉన్నతపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల, రాజాపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కరుణ కుమారి, సంజీవులు, జానయ్య, ప్రభాకర్, లెనిన్, శ్రీదేవి, అనిత, అరుణ, సునీత, సౌజన్య, పాట్రీషియ, రాజేశ్వరి, మాధవి, ఆశాబేగం, శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు. రాజాపేట ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జానయ్య సన్మాన పత్రం సమర్పించి అభినందించారు.

## జగన్నాథ ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు



జిన్నారం,ప్రజాస్ఫూర్తి 19 : జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం మున్సిపాలిటీలోని జగన్నాథ ఆలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరితో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ బీజేపీ నాయకుల ఆహ్వానం మేరకు జగన్నాథ ఆలయానికి వచ్చిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి సతీమణి గోదావరితో కలిసి జగనన్నాథుని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి, సరిత, మేఘనా రెడ్డి, రవీందర్ రెడ్డి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోజువారి కూలీలకు అల్పాహారం పంపిణీ




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ గౌరవ సభ్యుడు గోశిక కరుణాకర్ సుమతి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్నకొండూరు రోడు చౌరస్తా వద్ద రోజు వారి కూలీలకు శనివారం అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షుడు కొసనం రాంరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మదిన, వివాహ మహోత్సవాలు నిర్వహించుకునే సందర్భాలలో ఇలాంటి సేవ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల సమాజ సేవకులుగా గుర్తింపబడతారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ కార్యదర్శి తిరందాసు జగన్నాథ్, కోశాధికారి ఎండి అతహర్ పాషా, సభ్యులు కటకం ప్రశాంత్, వేముల నరసింహ, సిలివేరు మంగయ్య, దాచేపల్లి శ్రీనివాస్, కాసుల వెంకటేశం, అయ్యాడపు ప్రతాపరెడ్డి, సురోజు సత్యనారాయణ, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## వర్ష సూచనలు ఉన్నందున రైతులు జాగ్రత్త వహించాలి

**- డి నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

**- చింతల దామోదర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: అకాల వర్షాలు కురుస్తాయి అన్న సూచనలు ఉన్నందున ధాన్యం ఆరబెట్టిన రైతులు జాగ్రత్త వహించాలని పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సూచించారు. చౌటుప్పల్ మండలం డి నాగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి లారీలు రావడానికి మట్టి పోయించాలని కోరగా, వెంటనే స్పందించి మట్టిని పోయించాలని కార్యదర్శికి తెలిపారు. ఈ సందర్భంగా చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని అరబెట్టుకోవాలని, తాళ్లు లేకుండా శుభ్రపరచుకోవాలన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ధాన్యరాశులకు అనుగుణంగా టార్పలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి వై రమేష్, అనిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరి కోసం కృషి

*** మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : త్వరలో గంధ మల్ల రిజర్వాయర్, రాజంపేట మండలంలో గొలుసు కట్టు చెరువులను కాలువల ద్వారా నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చుకుంటానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రాజపేటలోని అత్యధిక గృహంలో ఆయన మీడియాతో మాట్లా డారు. రాజపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల చొప్పున అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు వస్తాయని తెలిపారు. ప్రకృతి కన్నెర్ర చేసి పిడుగుపాటు వల్ల నష్టపోయిన రేణిగుంట చల్లూరు గ్రామాల రైతులను వెంటనే ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఆందోళన చెందొద్దని ప్రభుత్వ బీర్ల ఐలయ్య అన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ ప్రకృతి విపత్తు కింద ప్రత్యేక నిధులు మంజూరీ చేసి రైతు కుటుంబాలకు అందజేయనున్నట్లు తెలిపారు. నష్టపోయిన వరి పంటలు, మామిడి తోటలకు నష్ట పరిహారం వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడినట్లు చెప్పారు.రాజపేట మండలం లో మల్లయి చెరువు కాలువ పనులకు ,తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తాగు సాగు నీరుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. పండిన పంటను వెంటనే కొనుగోలు చేసి మూడు రోజుల్లనే రైతు ఖాతాలు డబ్బులు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బందులు పడవద్దన్నారు..రాజపేట మండలం బేగం పేట,రేణికుంట గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం దృష్టికి రాగానే వెంటనే పోలీస్,రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని,ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. మన ఇసుక ను మనం కాపాడుకోవాలని, ఇంటి నిర్మానానికి సంబంధించి అవసరం ఉంటే రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకొని ఇసుకను ఉపయోగించుకోవలన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాల వారికి బియ్యం, ఆర్థిక సాయం, పేద యువతి వివాహానికి రూ.5000 లు అందించే కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమం జరుగుతుందని బీర్ల ఎల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజుగౌడ్, మాడోత్ రాములు నాయక్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రేగు సిద్ధులు, నమిల కేదారి, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, నాగిర్తి రాజిరెడ్డి, జెల్ల బిక్షపతి గౌడ్, జాల పాండరీ, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, మేడిశెట్టి సురేందర్, గౌరబక్కులు, ఆర్కాల గాల్ రెడ్డి, చల్లూరు సుధాకర్, రావుల హరిబాబు, ఆముకుంట రంగ నరేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి**

**- తడిసిన, దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేకే**





ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఈదురు గాలులు, వడగళ్ల వాన కారణంగా ముస్తాబాద్ మండలంలోని నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలంలోని ముస్తాబాద్, మద్దికుంట గ్రామాలో అకాల వర్షానికి తడిసిన ధాన్యం, దెబ్బ తిన్న పంటలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, నష్టపోయిన ప్రతీ రైతుకు ప్రభుత్వ పరంగా సహాయం అందించేలా కృషి చేస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి, నష్టపోయిని రైతులతో మాట్లాడిరచారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన పంటను అంచనా వేయాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ విపత్తు ద్వారా రూ. 10 లక్షలు అందజేయాలి

*** బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్**



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : పిడుగుపాటుకు 50కి పైగా గొర్రెలు, మేకలు మృతి చెందిన బాధిత రైతు బండి మల్లయ్య కుటుంబానికి వెంటనే జాతీయ విపత్తు ద్వారా 10 లక్షల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి రాజాపేట మండలం రేణిగుంట గ్రామం చెందిన రైతు బండి మల్లయ్య కు సంబంధించిన 50 కి పైగా గొర్రెలు, మేకలు పిడుగుపాటుకు మృతి చెందడంతో వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లిన ఊరుకూరు అశోక్ గౌడ్ పరిస్థితిని చూసి దిగ్భ్రాంతి చెందారు. రైతు బండి మల్లయ్య ను పరామర్శించి ఓదార్చారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జాతీయ విపత్తు ద్వారా 10 లక్షల రూపాయలు కుటుంబానికి అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, రేణిగుంట తాజా మాజీ ఉపసర్పంచి బూరుగు రాజశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

## బాధిత రైతు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



రాజపేట, ప్రజా స్ఫూర్తి: పిడుగుపాటుకు రాజపేట మండలంలోని రెండు గ్రామాలలో రైతులకు సంబంధించిన గొర్రెలు, మేకలు, గేదలు మృతి చెందగా శనివారం బాధిత రైతు కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని అందించిన ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య 10వేల రూపాయల చొప్పున 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. రాజపేట మండలం రేణికుంట గ్రామంలో రైతు బండి మల్లయ్యకు చెందిన 51 మేకలు, గొర్రెలు మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల అయిలయ్య మరణించిన మేకలు గొర్రెల వద్ద రోదిస్తున్న మల్లయ్య కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యంగా ఉండాలని చెపుతూ మానసింకంగా ధైర్యం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు కి ఫోన్ చేసి పాడిరైతు మల్లయ్యను అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందిచాలన్నారు. చల్లూరు గ్రామంలో పిడుగు పడటం తో ,నిరుపేద రైతు ఎర్ర ,(మంతపురి ) నరసయ్య చూడి ఆవు, గేదె లు మృతి చెందగా రైతును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. ప్రభుత్వం తరపున సాయం అందజేయనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్ హనుమంత రావు కి ఫోన్ చేసి ,రైతు ఎర్ర (మంతపురి ) నరసయ్య ను అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందిచాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి మదర్ డైరీ లో అక్రమాలు

*** అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ మదర్ డైరీ చైర్మన్ కు వినతిపత్రం అందజేత**

యాదాద్రి భువనగిరి , ప్రజా స్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కల్తీ పాల అక్రమానికి పాలుపడుతున్న భువనగిరి మదర్ డైరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ ఆటో డ్రైవర్ రమేష్ లపై తగు చర్యలు తీసుకోవాలని వారి స్థానంలో వేరే వారిని నియమించాలని హయత్ నగర్ మదర్ డైరీ చైర్మన్ కు భువనగిరి మండలం, ముత్తిరెడ్డిగూడెం గంగసానిపల్లి గ్రామాల పాల రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రములోని మధర్ డైయిరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ మరియు ఆటో డ్రైవర్ రమేష్ లు ముగ్గురు కుమ్మక్కై గ్రామాల నుండి వచ్చే పాలను సేకరించి అట్టి దానిలో ఉదయము & సాయంత్రం రెండు పూటల సేకరించిన పాలలో సుమారు 50 లీటర్ల నుండి 100 లీటర్ల వరకు పాలు తొలగించి దానికి బదులు నీళ్ళు కలిపి హయత్ నగర్ మధర్ డైయిరీ కి తరలి స్తున్నారని ఇందుకు సాక్షిగా వీడియోలు, పోటోలు మరియు డిస్పాసులు ఉన్నాయని, అక్రమానికి పాల్పడుచున్న మధర్ డైయిరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ , ఆటో డ్రైవర్ రమేష్ లపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు పులిగిల్ల బాలయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పుట్ట శివకుమార్ యాదవ్ రైతులు పాల్గొన్నారు

## ప్రకృతి బీభత్సానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*** మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : ప్రకృతి బీభత్సానికి నష్టపోయిన రైతులందరినీ వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాజాపేట మండలం రేణుకుంట గ్రామానికి బండి మల్లయ్య కు చెందిన 50 కి పైగా గొర్రెలు మేకలు పిడుగుపాటుకు మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం అందించి ఆర్థిక సహాయంగా తక్షణం 10,000 రూపాయలు ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షానికి నష్టపోతున్న రైతులను గుర్తించి వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు స ట్టు తిరుమలేష్, రాజపేట మండలం మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరీ భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, బూరుగు నర్సిరెడ్డి, గుంటి కృష్ణ, సంఘీ ఉపేందర్, కిషన్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ విస్తృత స్థాయి సమావేశం



బొమ్మలరామారం, ప్రజాస్ఫూర్తి: బొమ్మలరామారం మండల బిజెపి పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పూర్తి కమిటీ ఎన్నికల గురించి జిల్లా సీనియర్ నాయకుల మండల సీనియర్ నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా దాసరి మల్లేశం , ఓబీసీ మోర్చా మహేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, నర్సింహ గౌడ్ ,సాయి కుమార్ ,నర్సింహా రెడ్డి, దేవసింగ్ నాయక్, పరమేష్ నాయక్,భాస్కర్,ఎల్లా గౌడ్, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, బీమరి రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

*** రైతు బంధు మండల మాజీ అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు**



ప్రజాస్ఫూర్తి, ముస్తా బాద్: ముస్తాబాద్ మండలంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని రైతు బంధు మండల మాజీ అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అకాల వర్షం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షం కారణంగా నష్టపోతున్నారని, ఒకవైపు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షాల కారణంగా తడిసి ముద్దవ్వడమే కాకుండా, మరోవైపు కోత ధశలో ఉన్న ధాన్యం కూడా రాలిపోయి నష్టపోతున్నారని, 40శాతం వరకు కోయని ధాన్యం ఇప్పటికే అకాల వర్షాల కారణంగా రాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు మామిడి రైతుకు కూడా అకాల వర్షం అపార నష్టాన్ని తెచ్చి పెడుతుందని, ఈదురుగాలులు, వడగళ్ల వాన కారణంగా మామిడి కాయలు నేలరాలుతూ మామిడి రైతు నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటి వరకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## గాంధీ నగర్ అంగన్ వాడీ సెంటర్ లో ఘనంగా పోషకాహర వారోత్సవాలు




జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడుతారని అంగన్ వాడీ అధికారి ఆర్జేడీ మోతి అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో శనివారం ఐసీడిఎస్ అంగన్ వాడీ సెంటర్ లో పోషకాహర వారోత్సవాలు జరిగాయి. ఈ వేడుకలకు అంగన్ వాడీ అధికారి ఆర్జేడీ మోతి,సీపిడిఓ రేణుక, స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్,సూపర్ వైజర్ జ్యోతి లు పాల్గొని సామూహిక శ్రీమంతాలు, చిన్నారుల కు అక్షరాబ్యాసం, పిల్లలకు అందజేయ వలసిన పౌష్టికాహారాల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జగదీశ్వరి, అంగన్వాడీ టీచర్లు లలిత, నాగ లక్ష్మి, గ్యానేశ్వరి,పిల్లల తల్లులు పాల్గొన్నారు..

# ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు

*** ప్రజలకు సేవ చేయడమే నిజమైన శుభాకాంక్షలు: ఎంపీ ఈటల రాజేందర్**







కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : నిబద్ధత కలిగిన నాయకుడు, కూకట్ పల్లి నియోజకవర్గం స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం వారి నివాసం వద్ద వారి అభిమానులు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ పాల్గొని రాజేశ్వరరావు ను శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావ స్థానిక జర్నలిస్టులకు సంక్షేమ నిధి కోటి రూపాయలు ప్రకటించారు. తన పుట్టినరోజు సందర్భంగా 25 లక్షల రూపాయలు చెక్కు ఈటల రాజేందర్ చేతుల మీదుగా జర్నలిస్టులకు రాజేశ్వరరావు అందజేశారు. అనంతరం రాజేశ్వరరావు జన్మదిన పురస్కరించుకొని కూకట్ పల్లి స్వచ్ఛభారత్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. అమోర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్ష రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేటువంటి దాతలను అభినందించారు. పేద మధ్యతరగతి నిరుపేద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ పొందినటువంటి మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పేద మహిళలకు నిరుపేదలకు అండగా నిలుస్తూ నాయకుడిగా అందరివాడుగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. ఆ భగవంతుడు రాజేశ్వరరావుకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ నాయకుల వలే సేవలు అందించేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. సమాజానికి సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. ప్రజా సేవకుడిగా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేయలన్నారు. అదేవిధంగా విఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్ కోసం అనేక నినాదంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, జర్నలిస్టులు, జిహెచ్ఎంసి సిబ్బంది, విఎన్ఆర్ , విఆర్ఆర్ అభిమాన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెదురు సాగు పై అవగాహన కల్పించాలి

**: సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు , ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల, ములకలపల్లి , చంద్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు , ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ సీఆర్పీల పనితీరు పై ఈ సమావేశంలో చర్చించారు. మునగ సాగు , మునగాకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

*** జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం..**

*** తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత**

*** అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**



ప్రజాస్ఫూర్తి (కూకట్ పల్లి) : నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సంద ర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి

*** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శని వారం బిఆర్ఎస్ భవన్ లో మాజీ మంత్రి ,సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 2001లో పార్టీ స్థాపించినప్పుడు తెలంగాణలో ఈ పార్టీ ఉంటదా లేదా అని చెప్పి వీలు తెలంగాణ ఎప్పుడు తీసుకురావాలి అని ఆ రోజు అవహేళన చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారన్నారు. అటువంటి సమయంలో పార్టీని స్థాపించి 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరాలు పరిపాలించి ఎన్నో సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టినారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. జిహెచ్ఎంసి లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పెద్ద ఎత్తున 27న జరిగే సభకు తరలివచ్చి దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, కొమిరిశెట్టి సాయిబాబా, ముఖ్య నాయకులు వాళ్ళ వాలా హరీష్ రావు, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీకాంత్ ముదిరాజ్ , గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, అల్లావుద్దీన్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపు శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్రావు, వెంకటేష్ యాదవ్, మల్లేష్, సాయి గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి:సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, రేగళ్ల సెక్టార్ గంగమ్మకాలనీ, క్రాంతినగర్ అంగన్వాడి కేంద్రం టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకుకూరలు, చిరుధాన్యాలు,పండ్లు తీసుకోవాలన్నారు.గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు.అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టికాహార సరుకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు.

*** ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్న**

తాను ఇక్కడికి, రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్ని తాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రైనింగ్ సమయంలో క్రాంతినగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.వి.యం ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : గాజులరామారం డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ లోని ఏ.వి.యం ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల మెప్పు పొందినారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు, ప్రధానోపాధ్యాయురాలు బోసాని అనూష లు పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన చిన్నారులకు ఆట పాటలతో విద్య బుద్ధులు నేర్పిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమబెంగాల్ లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి: విశ్వహిందూ పరిషత్

యాదాద్రి భువనగిరి జిల్లా ,(ప్రజాస్పూర్తి) : బెంగాల్ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకొని రాష్ట్రపతి పాలన విధించాలని కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు వెంటనే అరికట్టాలన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో మతహింసవాదులు హిందూ వ్యతిరేకులు అక్కడున్నటువంటి హిందువులపైన దాడులు చేస్తూ వారి యొక్క ఆస్తుల పైన దాడులు అరాచకాలపై పశ్చిమ బెంగాల్ హిందువులకు మద్దతుగా యావత్తు భారతదేశం వారికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో హిందూ వ్యతిరేకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి ఏక్కడి... బెంగాల్ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకొని రాష్ట్రపతి పాలన విధించాలని కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో హిందూ వ్యతిరేకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి ఏక్కడికక్కడ హిందువులందరూ ఏకమై సంఘటిత శక్తిగా ఉండాలని పిలుపునిచ్చారు... స్వార్థపరులైన ఓటు బ్యాంకు కోసం కుహనా రాజకీయ నాయకులారా.. బెంగాల్లో జరుగుతున్న మారణకండ మీ అందరికీ కనిపించడం లేదా హిందువులందరూ మరణానికి వారి ఆస్తులను కోల్పోతుంటే మీ కళ్ళకు కనబడడంలేదు మీకు హిందువుల ఓట్లు కావాలి కానీ హిందువుల మనోభావాలు మానప్రాణాలు మీకు అవసరం లేదా హిందువులందరూ ఏకమైతున్నారు... ఈ స్వార్థ రాజకీయ నాయకులను బొందపెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని ధర్మ రక్షణ దేశ రక్షణలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ముందుండి హిందూ వ్యతిరేకులను తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు విశ్వహిందూ పరిషత్ భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ సత్సంగ్ ప్రముఖ్ వల్లబోజు సతీష్ జూలకంటి రమణ మండల కార్యదర్శి రెడ్డి పోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయాలి

శేరిలింగంపల్లి, (ప్రజాస్పూర్తి) : ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) ,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు పాల్గొని మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించారు. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు. అనంతరం వారు రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్, యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్, తెరల శ్రీనివాస్, దొంతుల అన్నయ్య, నాయకులు చంద్రకాంత్, సంజీవ రెడ్డి, లక్ష్మీ హరినాథ్, నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్,నగేష్,అజిత్,శివకుమార్,ప్రవీణ్,పబ్బ నరేష్,లింగ వేణుగోపాల్,సతీష్,రమాకాంత్,ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ , సాయి, జమీల్,వెంకటరమణ టెంపుల్ ఛైర్మెన్ ప్రవీణ్ కుమార్ గుప్తా,ఉప్పల రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## ఏ.వి.యం ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కుత్బుల్లాపూర్, (ప్రజాస్పూర్తి) : గాజులరామారం డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ లోని ఏ.వి.యం ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల మెప్పు పొందినారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు, ప్రధానోపాధ్యాయురాలు బోసాని అనూష లు పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన చిన్నారులకు ఆట పాటలతో విద్య బుద్ధులు నేర్పిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మీ పిడికిలి బలమెంత..?



మనం రోజూ రకరకాల పనులు చేస్తుంటాం. నడవటం వంటి తేలికైన పనుల దగ్గరి నుంచి బరులెత్తడం లాంటి కష్టమైన పనుల వరకూ ఎన్నెన్నో చేస్తుంటాం. వీటన్నింటినీ సజావుగా చేయాలంటే కండరాలు దృఢంగా ఉండటం ఎంతో అవసరం. కానీ వయసు మీద పడుతున్నకొద్దీ మన కండరాల మోతాదు కూడా తగ్గిపోతుంటుంది. మధ్యవయసు నుంచీ ఏటా 1-2 శాతం చొప్పున కండరాలు క్షీణిస్తుంటాయని అంచనా. ఇలా 80 ఏళ్లు వచ్చేసరికి సుమారు 40 శాతం కండరాల మోతాదు తగ్గిపోవచ్చు. శారీరక శ్రమ లేకపోవటం.. టెస్టోస్టీరాన్, గ్రోతర్మోన్ వంటి హార్లోన్లు తగ్గటం.. వయసుతో పాటు ఒంట్లో తలెత్తే వాపు ప్రక్రియ ప్రోటీన్ తగినంత తీసుకోకపోవటం వంటివ న్నీ కండరాల క్షీణతకు దారితీస్తుంటాయి. కండరాలు.. ముఖ్యంగా కాలి కండరాలు బలహీనమైతే నడక వేగం తగ్గుతుంది. కింద పడిపోయే ముప్పూ పెరుగుతుంది. కండరాల క్షీణత గురించి తెలుసుకోవాలంటే.. పిడికిలి బలాన్ని తెలిపే డైనోమీటరు ఇందుకు ఎంతగానో తోడ్పడుతుంది. దీనిలోని పట్టీని వేళ్లతో పట్టుకొని గట్టిగా నొక్కటం ద్వారా పిడికిలి బలమెంతో తెలుస్తుంది. మహిళలైతే 16 కిలోల కన్నా తక్కువ, పురుషులైతే 26 కిలోల కన్నా తక్కువుంటే కండరాల బలం చాలా తక్కువగా ఉందని అనుకోవచ్చు. డెక్సా (ఎక్స్ ) పరీక్షతోనూ కండరాల మోతాదు తెలుసుకోవచ్చు. అయితే కండరాలకు కాసింత పని చెప్పటం, సమతులాహారం తీసుకోవటం ద్వారా కండరాల ధృడతాన్ని పెంచుకోవచ్చు. కాబట్టి మధ్యవయసు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిది.

**కండరాల దృఢతం పెరగటానికి బరువులను, వ్యతిరేక బలాన్ని తట్టుకునే వ్యాయామాలు (ప్రోగ్రెసివ్ రెసిస్టెన్స్) బాగా ఉపయోగపడతాయి. అందువల్ల శక్తిని బట్టి బరువులు ఎత్తటం, సాగే బ్యాండ్ల వంటి పరికరాలతో వ్యాయామాలు చేయటం మంచిది. ముందు చిన్న బరువులతో ఆరంభించి.. క్రమంగా పెంచుకుంటూ రావాలి. దీంతో తుంటి, మోకాలు, మడమలు, భుజాల కండరాలు బలోపేతమవుతాయి.**

నెమ్మదిగా కదులుతూ, కదలికలపై మనసు పెట్టి చేసే యోగా, తాయ్ వంటి సంప్రదాయ పద్ధతులు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి కండరాలను, కీళ్లను బలోపేతం చేయటంతో పాటు శరీరం తూలిపోకుండానూ కాపాడతాయి. మానసిక ప్రశాంతత కూడా చేకూరుతుంది. ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవాలి. అలాగే క్యాల్షియం లభించే పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు తీసుకోవాలి. మెగ్నీషియంతో నిండిన అంజీరా, అరటిపండు, క్యాబేజీ, చిక్కుళ్లు, పప్పులు, చేపలు.. బాదం, జీడిపప్పు వంటి గింజపప్పులు విధిగా తీసుకోవటం మంచిది.



**బరువు తగ్గడం చాలా పెద్ద ఛాలెంజ్. ఏళ్ల తరబడి కసరత్తులు చేసిన కనీసం కూడా బరువు తగ్గరు చాలా మంది. ప్రతి రోజూ జిమ్‌కు వెళ్లి చెమట చెరువులు కట్టించినా ఫలితం అంతంత మాత్రంగానే కనిపిస్తుంది. స్పెషల్ ట్రైనర్‌ను పెట్టుకున్నా రిజల్ట్స్ మాత్రం కనిపించట్లేదు. ఇది యువత ముందు ఉన్న అతిపెద్ద ఛాలెంజ్‌గా మారింది. అయితే నిపుణులు మాత్రం బరువు తగ్గడం అనేది అతిపెద్ద సమస్యే కాదని అంటున్నారు. కరెక్ట్‌గా ప్రయత్నించాలే కానీ ఒక్క వారంలో ఐదు కిలోల బరువు తగ్గొచ్చంటున్నారు. కఠిన ఆహార ప్రణాళిక, వ్యాయామంతో ఇది సాధ్యమవుతుందని అంటున్నారు. అదే విధంగా వారంలో ఐదు కిలోల బరువు తగ్గాలంటే ఎలాంటి డైట్ మెయింటెయిన్ చేయాలంటే..**

# ఇలా చేస్తే వారంలో 5కిలోల బరువు తగ్గేయొచ్చు..!

**డైట్ ప్లాన్ అనేది కేవలం ఆహారం తగ్గించడమే కాకుండా పూర్తి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. బరువు తగ్గే క్రమంలో మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించే పద్ధతిలోనేర ప్లాన్ చేసుకోవాలని నిపుణులు చెప్తున్నారు. ఆరోగ్యకరమైన పద్ధతిలో వారంలోనే సులువుగా మూడు నుంచి అయిదు కిలోలు బరువు తగ్గొచ్చు. వారంలో ఐదు కిలోల బరువు తగ్గడం అనేది ఆషామాషీ వ్యవహారం కాదు. అదొక పెద్ద ఛాలెంజ్. నికుంఠిత దీక్షతోనే దీనిని సాధించగలం. అందుకు పక్కా టైమ్‌టేబుల్‌ను కూడా పాటించాలి. అది ఎలా అంటే.**

**ఉదయం 6.30**

సోంపు గింజల నీరు: ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ సోంపు గింజలను రాత్రంతా నానబెట్టండి. దాన్ని ఉదయాన్నే పరగడుపున వడకట్టి ఖాళీ పొట్టతో త్రాగాలి. దీని వల్ల జీర్ణక్రియకు మేలు జరగుతుంది. పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి.

**అల్పాహారం:**
**ఉదయం 8 గంటలకు**

బ్రేక్ ఫాస్ట్లో అవోకాడో కచ్చితంగా ఉండేలా చూసుకోండి. ఒక అవోకాడోను, నల్ల ఉప్పు, నిమ్మరసంతో కలిపి తినాలి. దీనిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. పిండి పదార్థాలు పూర్తిగా ఉండవు, ప్రోటీన్ తక్కువగా ఉంటుంది.

**అల్పాహారం తిన్నాక**
**ఒక గంట గ్యాప్ ఇచ్చి గ్రీన్ టీ తాగాలి..**

మిడ్ మార్నింగ్ స్నాక్స్: ఉదయం 10.30 గంటలకు కీరదోసకాయ, పుదీనా డిటాక్స్ వాటర్: ఒక గ్లాసు కీరదోసకాయ ముక్కలు, పుదీనా ఆకులు, చిటికెడు పింక్ సాల్ట్ వంటివి కలిపి దీన్ని తయారుచేయాలి. దీనిలో కేలరీలు పూర్తిగా సున్నా.

**లంచ్:**

మధ్యాహ్నం 1 గంటకు ఆలివ్ ఆయిల్ తో గుమ్మడికాయ నూడుల్స్: ఒక కప్పు గుమ్మడికాయ గుజ్జును ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్ లో వేసి, వెల్లుల్లి, మిరపకాయలతో వేయించుకుని తినాలి.

**గ్రీన్ సలాడ్:**

పాలకూర, దోసకాయ, కొన్ని బాదం పప్పులు, నిమ్మకాయ రసం చల్లుకుని తినాలి. దీనిలో తక్కువ కార్బో, తక్కువ ప్రోటీన్ మరియు హైడ్రేటింగ్.

**గ్రీన్ టీ:**

ఒక కప్పు గ్రీన్ తాగడం వల్ల ఉపయోగం ఉంటుంది.

**డిన్నర్: రాత్రి 7.30కు**

వెజిటేబుల్ సూప్: ఉడికించిన పాలకూర, సెలెరీ, పుట్టగొడుగులతో తయారుచేసిన సూప తాగితే మంచిది. ఉప్పు, నల్ల మిరియాల పొడి వేసి తయారు చేసి ఈ సూప్ లో పిండి పదార్థాలు ఉండవు. ప్రోటీన్ తక్కువగా ఉంటుంది.

**సోంపు గింజల టీ:**

సోంపు గింజలను నీటిలో వేసి బాగా మరిగించండి. ఆ నీటిని వడకట్టి ఆ నీళ్లను తాగాలి. సాయంత్రం 4 గంటలు కొబ్బరి నీరు తాగాలి. ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. కొబ్బరి నీళ్లు తాగడం కుదరకపోతే హెర్బల్ టీ తాగవచ్చు

**సోంపు దాల్చినచెక్క నీరు:**

సోంపు గింజలు, ఒక చిన్న దాల్చినచెక్క కర్రను నీటిలో మరిగించి ఆ నీటిని తాగేందుకు ప్రయత్నించండి. ఇది అద్భుతంగా పనిచేస్తుంది. ఈ డైట్ తో ఒక గంట కార్డియో చేస్తే మంచిది. ఇలా తిని... వ్యాయామం చేస్తే వారంలో మీరు 5 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ బరువు తగ్గే అవకాశం ఉంది.

### వరుసగా ఆరోవారం పెరిగిన

## భారత్ ఫారెక్స్ నిల్వలు..!



**న్యూఢిల్లీ:** ఈ నెల 11వ తేదీతో ముగిసిన వారంలో భారత విదేశీ మారక ద్రవ్య నిల్వలు 1.567 బిలియన్లు పెరిగి 677.835 బిలియన్లకు చేరుకున్నాయి. వరుసగా ఆరోవారం విదేశీ మారక ద్రవ్యం నిల్వలు పెరిగినట్లుగా ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఏప్రిల్ 4తో ముగిసిన గతవారంలో ఫారెక్స్ నిల్వలు 10.872 బిలియన్లు పెరిగి 676.268 బిలియన్లకు చేరాయి. సెప్టెంబర్ 2024లో విదేశీ మారక ద్రవ్య నిల్వలు 704.885 బిలియన్లతో గరిష్ఠ స్థాయికి పెరిగాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన డేటా ప్రకారం.. ఫారెక్స్ నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు ఏప్రిల్ 11తో ముగిసిన వారంలో 892 మిలియన్లు పెరిగి 574.98 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల్లో విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో.. ఉన్న యూరో, పౌండ్, యెన్ వంటి యూఎస్‌యేతర యూనిట్ల పెరుగుదల, తరుగుదల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ వారంలో బంగారు నిల్వలు 638 మిలియన్లు పెరిగి 79.997 బిలియన్ల చేరుకున్నాయని ఆర్‌బీఐ తెలిపింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 60 మిలియన్లు తగ్గి 18.356 బిలియన్లకు చేరుకున్నాయని సెంట్రల్ బ్యాంక్ పేర్కొంది. ఐఎంఎఫ్ వద్ద భారతదేశ రిజర్వ్ స్థానం 43 మిలియన్లు పెరిగి 4.502 బిలియన్ల డాలరకు చేరుకున్నాయని డేటా వివరించింది.

## వోక్స్‌వ్యాగన్ టిగువాన్ నయా ఎడిషన్ లాంచ్..!



**న్యూఢిల్లీ:** భారతదేశంలో ప్రీమియం కార్ల ప్రియులు వోక్స్‌వ్యాగన్‌కు సంబంధించిన టాప్-లైన్ ప్రీమియం ఎస్‌యూవీ వోక్స్‌వాగన్‌కు టిగువాన్ అప్‌డేట్ వెర్షన్ కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వోక్స్‌వ్యాగన్ కంపెనీ తన అప్‌డేటెడ్ వెర్షన్ వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను విడుదల చేసింది. రూ.49 లక్షల ప్రారంభ ధరతో రిలీజ్ చేసిన ఈ కారు దూరప్రయణాల్లో ఎలాంటి అనుభూతినిస్తుందనే విషయాన్ని ఓ ప్రత్యేక వీడియో ద్వారా చూద్దాం..

ఉదయపూర్ నుంచి జైపూర్ వరకు 400 కిలోమీటర్లకు పైగా ప్రయాణంలో టీవీ9 బృందం వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను ఎంచుకుంది. ఈ కారులోని క్లైమేట్ కంట్రోల్ ఫీచర్ 42-43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య కారు లోపల సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా కారులో ఉన్న ఏడీఎస్, మల్టీ డ్రైవ్ మోడ్ కారణంగా గంటకు 100 కి.మీ వేగంతో ఈజీగా దూసుకుపోవచ్చు.

వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్ ఎస్‌యూవీ 2 లీటర్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 204 హెచ్‌పీ, 320 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మీరు కారు యాక్సిలరేటర్ నొక్కిన వెంటనే లీనియర్ పవర్ పొందిన వెంటనే పికప్ మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

## లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి..

### పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ..!



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది.

మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణా సరిహద్దుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షితంగా ఉండటానికి ఆదాయ వనరుల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి. అవసరమైనప్పుడు మీ పన్ను రిటర్న్‌లలో ఎల్లప్పుడూ అధిక విలునవైన లావాదేవీలను వెల్లడించడం మంచిది.

# బట్లర్ విధ్వంసక ఇన్నింగ్స్..

### రికార్డు లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్



**అహ్మదాబాద్:** ఐపీఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. సొంతగడ్డపై రెచ్చిపోయిన శుభ్‌మన్ గిల్ సేన టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చింది. భారీ ఛేదనలో వికెట్ కీపర్ జోస్ బట్లర్(97) విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు విఫలమైనా.. బట్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(43)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 119 రన్స్ జోడించడంతో ఐపీఎల్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది గుజరాత్. ఫలితంగా టేబుల్ టాపర్‌కు రెండో ఓటమి ఎదురైంది.

సొంతగడ్డపై గుజరాత్ టైటన్స్ పంజా విసిరింది. టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెక్ పెట్టింది. 204 పరుగుల లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్(97 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఛేదనలో గుజరాత్‌కు ఆదిలోనే పెద్ద షాక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్(7)ను కరుణ్ నాయర్ రనౌట్ చేశాడు. దాంతో, 14 పరుగులకే తొలి వికెట్ పడింది. ఆ తర్వాత సాయి సుదర్శన్(36) అండగా జోస్ బట్లర్(97 నాటౌట్) ఢిల్లీ బౌలర్లను ఉతికేశాడు. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 60 రన్స్ జోడించి గుజరాత్‌ను పటిష్ట స్థితిలో నిలిపారు. అయితే.. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని కుల్దీప్ యాదవ్ విడదీశాడు. డేంజరస్ సుదర్శన్‌ను ఔట్ చేసి ఢిల్లీకి రెండో వికెట్ అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన 15వ ఓవర్లో రెచ్చిపోయిన బట్లర్ వరుసగా 4, 4, 4, 4, 4 బాది 20 రన్స్ పిండుకున్నాడు. దాంతో, గుజరాత్ గెలుపు వాకిట నిలిచింది. విజయానికి 11 పరగుల దూరంలో రూథర్‌ఫోర్డ్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రాహుల్ తెవాటియా(6) ఆఖరి ఓవర్లో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బంతికి వైడ్ రూపంలో 5 రన్స్ వచ్చాయి. దాంతో, గుజరాత్ ఖాతాలో ఐదో విజయం చేరింది.

### అక్షర్, అశుతోష్ దంచేయగా..

అహ్మదాబాద్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేసింది. గుజరాత్ టైటాన్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఢిల్లీ బ్యాటర్లు సమిష్టిగా కదం తొక్కారు. అక్షర్ పటేల్(33) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా ఓపెనర్ కరుణ్ నాయర్(31) మరోసారి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ప్రసిద్ కృష్ణ(4-41) హడలెత్తించినా.. ఆఖర్లో ఫినిషర్ అశుతోష్ శర్మ(37) సిక్సర్ల మోతతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. దాంతో, ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది.

## డీకే శివకుమార్‌తో అనిల్ కుంబ్లే భేటీ..



### రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించినట్లుగా ప్రచారం..

**న్యూఢిల్లీ:** టీమిండియా దిగ్గజ క్రికెటర్ అనిల్ కుంబ్లే కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో సమావేశమయ్యారు. ఇద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకున్నది. మాజీ కెప్టెన్, కోచ్‌తో భేటీ అయిన విషయాన్ని డీకే శివకుమార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. కుంబ్లే దేశానికి, కర్నాటకకు చేసిన సేవలను ప్రశంసించారు. భారత మాజీ కెప్టెన్, దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లేను తన నివాసంలో కలవడం ఆనందంది. కర్ణాటక, భారత క్రికెట్‌కు అపారమైన సేవలు అదందించారు. గర్వించదగ్గ కన్నడిగుడితో చర్చల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది' అంటూ డిప్యూటీ సీఎం పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇందుకు కుంబ్లే 'మీతో మాట్లాడడం అద్భుతంగా ఉందని.. తనకు సమయం కేటాయించినందుకు ధన్యవాదాలు' అని స్పందించాడు. అయితే, ఇద్దరి భేటీకి కారణం తెలియరాలేదు. ఇద్దరి భేటీపై సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తున్నది. దేశ రాజకీయాల్లోకి రావాలని అనిల్ కుంబ్లేను డీకే శివకుమార్ కోరినట్లు ప్రచారం జరుగుతున్నది. అయితే, ఈ వార్తలను కుంబ్లే కొట్టిపడేశాడు. ఇది కేవలం వ్యక్తిగత సమావేశం మాత్రమేనని స్పష్టం చేశాడు.

## అజారుద్దీన్‌కు బిగ్ షాక్





### ఉప్పల్ స్టేడియంలో పెవిలియన్ పేరు తొలగింపు..!

**హైదరాబాద్:** భారత జట్టు మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్‌కు పెద్ద షాక్. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలోని 'నార్త్ పెవిలియన్' కు పెట్టిన అతడి పేరును తొలగించనున్నారు. అజారుద్దీన్‌పై 2019లో నమోదైన కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు విశ్రాంత నాయ్యమూర్తి వి. ఈశ్వరయ్య నార్త్ స్టాండ్‌ను 'అజారుద్దీన్ పెవిలియన్'గా పిలవకూడదని శనివారం హెచ్‌సీఏను ఆదేశించారు. దాంతో, ఆ స్టాండ్‌ను ఇకపై అజారుద్దీన్ పేరుతో పిలవకూడదని హెచ్‌సీఏ ప్రకటన వెలువరించనుంది.

టీమిండియా మాజీ కెప్టెన్ అయిన అజారుద్దీన్ 2019లో హెచ్‌సీఏకు అధ్యక్షుడిగా సేవలందించాడు. ఆ సమయంలోనే అతడు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు ఎవరిని సంప్రదించకుండానే నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ తన పేరు పెట్టుకున్నాడు. అప్పటికే ఆ స్టాండ్ వీవీఎస్ లక్ష్మణ్ పేరుతో ఉంది.

దాంతో, ఈ విషయాన్ని తీవ్ర తప్పిదంగా పరిగణించిన అంబుడ్స్‌మన్.. నార్త్ స్టాండ్‌కు ఇకపై అజారుద్దీన్ పెవిలియన్‌గా పిలకూడదని హెచ్‌సీఏకు స్పష్టం చేసింది. అంతేకాదు ఇకపై మ్యాచ్ టికెట్ల మీద కూడా అజారుద్దీన్ పేరు ఉండకూడదని తెలిపింది. దాంతో.. అంబుడ్స్‌మన్ ఆదేశాలను ఆచరణలో పెట్టనుంది.

### కాంప్లిమెంటరీ పాస్‌ల వివాదం

ఈమధ్యే హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ జట్టు యాజమాన్యం మధ్య కాంప్లిమెంటరీ పాస్‌ల వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. తమను ఇబ్బంది పెడుతున్నారని హైదరాబాద్ ఫ్రాంచైజీ ఏకంగా బీసీసీఐకి లేఖ రాసింది. అయితే.. ఇరుపక్షాలు సమావేశమై ఒప్పందం చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. ఇంతకుముందు మాదిరిగానే హెచ్‌సీఏకు 3,900 కాంప్లిమెంటరీ పాస్‌లను సన్‌రైజర్స్ జట్టు కేటాయించనుంది.

## సంజూతో విభేదాలు.. స్పందించిన ద్రవిడ్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో గాసిప్స్ వేగంగా ప్రచారం అవుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ సంజూ శాంసన్‌ల మధ్య మాటలు కరువయ్యాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ద్రవిడ్ ఈ గాలి వార్తలను ఖండించాడు. తనకు, కెప్టెన్ సంజూ శాంసన్‌కు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల్ని తోసిపుచ్చిన ఆయన.. ఇద్దరం జట్టు ప్రయోజనాలకే కట్టుబడి ఉంటామని వెల్లడించాడు. 'అసలు ఇలాంటి వార్తలు ఎక్కడి నుంచి వస్తాయో.. ఎవరు ప్రచారం చేస్తారో నాకు తెలియడం లేదు. సంజూ, నేను సఖ్యతగానే ఉన్నాం. మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు. ఇద్దరం కూడా జట్టు ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. కెప్టెన్‌గా అతడు మేము తీసుకునే ప్రతి నిర్ణయంలో, ప్రతి చర్చలో భాగమవుతాడు' అని ద్రవిడ్ వివరించాడు. దాంతో, కెప్టెన్, కోచ్ మధ్య వివాదం నెలకొందనే వార్తలకు చెక్ పెట్టాడు ద్రవిడ్. అసలేం జరిగిందంటే.. ఏప్రిల్ 16న రాజస్థాన్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన టై అయింది. దాంతో,





సూపర్ ఓవర్ ఆడించారు. సూపర్ ఓవర్‌లో ఎవరిని ఆడించాలి అనే విషయంపై రాజస్థాన్ కోచ్ ద్రవిడ్.. జట్టు సభ్యులు చర్చించారు. అయితే.. వాళ్లతో పాటు శాంసన్ కూడా ఉండాల్సింది. కానీ, అతడు ఆ చర్చలో పాల్గొనలేదు. దాంతో, సంజూకు, కోచ్ ద్రవిడ్‌కు పడడం లేదని.. ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారం మొదలెట్టారు కొందరు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్యాన్స్ అనే ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన ఓ వీడియో క్షణాల్లో వైరలైంది. దాంతో, తమపై దుష్ప్రచారం చేస్తున్న వాళ్లకు చెక్ పెట్టాలనుకున్న ద్రవిడ్.. సంజూతో స్నేహంగానే ఉన్నానని వెల్లడించాడు. 18వ ఎడిషన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ రెండే మ్యాచుల్లో గెలుపొందింది. ప్రస్తుతం ఏడో స్థానంలో ఉన్న సంజూ సేన ఏప్రిల్ 19 శనివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది.

# 43 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీ..

టాకీస్: దక్షిణాదిలో ఒకప్పుడు అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. సాధారణంగా సినీప్రియులను ఆకట్టుకోవాలంటే గ్లామర్ షో చేయాల్సిన అవసరం లేదని.. స్కిన్ షో చేయకుండానే వెండితెరను ఏలేసింది ఈ బ్యూటీ. సిల్వర్ స్క్రీన్ పై ఎక్స్ ఫోజింగ్ చేయకుండానే టాప్ హీరోయిన్ గా వరుస సినిమాలతో దూసుకుపోయింది. టాలీవుడ్ బాపు బొమ్మగా.. జూనియర్ సౌందర్యగా గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ స్నేహ. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. గోపిచంద్ సరసన తొలివలపు సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది స్నేహ. ఆ తర్వాత తరుణ్ సరసన ప్రియమైన నీకు సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. దీంతో ఈ మూవీతో తెలుగులో వరుస అవకాశాలు అందుకుంది. స్కిన్ షో చేయకుండానే సంప్రదాయ లుక్ లో ఎంతో పద్ధతిగా కనిపిస్తూ అద్భుతమైన నటనతో అడియన్స్ హృదయాలను గెలుచుకుంది స్నేహ. తెలుగులో హనుమాన్ జంక్షన్, శ్రీరామదాసు, రాధ గోపాలం, ఎవడోయ్ శ్రీవారు వంటి చిత్రాల్లో నటించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే తమిళ హీరో ప్రసన్నను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరికి బాబు, పాప ఉన్నారు. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న స్నేహ.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఇటు చీరల వ్యాపారం స్టార్ట్ చేసింది స్నేహ. పట్టుచీరల షాపింగ్ మాల్ సైతం ఓపెన్ చేసింది. తాజాగా తన ఇన్ స్టాలో స్నేహ షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. గోల్డెన్ కలర్ డ్రెస్ లో మరింత అందంగా కనిపిస్తుంది స్నేహ.





# ఎర్ర చీరలో కుర్ర భామ..

**ఆహా.. అనిపిస్తున్న అయేషా ఖాన్ ఫోటోలు**

టాకీస్: అయేషా ఖాన్ జూనియర్ ఆర్టిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించి, ప్రస్తుతం టాలీవుడ్‌లో సంచలనంగా మారింది. ముంబైకి చెందిన ఈ నటి మోడల్‌గా తన వృత్తిని మొదలుపెట్టి, ఆ తర్వాత నటన వైపు అడుగులు వేసింది.బాలీవుడ్ లో ఏక్తా కపూర్ తెరకెక్కించిన డైలీ సోప్ కసౌతీ జిందగీ కేలో జూనియర్ ఆర్టిస్టుగా అరంగేట్రం చేసింది. అయేషా ఖాన్ జూనియర్ ఆర్టిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించి, ప్రస్తుతం టాలీవుడ్‌లో సంచలనంగా మారింది. ముంబైకి చెందిన ఈ నటి మోడల్‌గా తన వృత్తిని మొదలుపెట్టి, ఆ తర్వాత నటన వైపు అడుగులు వేసింది. బాలీవుడ్ లో ఏక్తా కపూర్ తెరకెక్కించిన డైలీ సోప్ కసౌతీ జిందగీ కేలో జూనియర్ ఆర్టిస్టుగా అరంగేట్రం చేసింది. 2019లో బాలవీర్ రిటర్న్స్ సీరియల్‌లో నెగెటివ్ రోల్‌లో నటించి గుర్తింపు పొందింది. ఆతర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. 2023లో హిందీ బిగ్ బాస్ సీజన్-17లో కంటెస్టెంట్‌గా పాల్గొని విస్తృత ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 2022లో ముఖచిత్రం చిత్రంతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది, ఇందులో మాయా ఫెర్నాండెజ్ పాత్రలో మెప్పించింది. ఆ తర్వాత 2024లో ఓం భీమ్ బుష్ లో గ్లామరస్ రోల్‌తో మంచి మార్కులు అందుకుంది. విశ్వక్ సేన్‌తో ఓ చిత్రంలో డ్యాన్స్ నంబర్‌లో కనిపించి, "మోత మోగిపోద్ది" అంటూ అభిమానులను అలరించింది. రీసెంట్ గా సన్నీడియోల్ నటించిన జాట్ మూవీలోనూ మెరిసింది ఈ అమ్మడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదానికి మంచి ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఎర్ర చీరలో కొన్ని ఫోటోలను పంచుకుంది ఈ బ్యూటీ. ఈ ఫోటోలు నెటిజన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

# ఓటీటీలోకి రానున్న మ్యాడ్‌స్క్వేర్



టాకీస్: ఇటీవల విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ 'మ్యాడ్ స్క్వేర్' ఎలాంటి విజయం అందుకుందో చెప్పక్కర్లేదు. ఉగాది కానుకగా మార్చి 28న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ రిలీజైన ఈ మూవీ కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్ అంశాలతో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్..లు హీరోలుగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూలు చేసింది. 'మ్యాడ్' మూవీకి కొనసాగింపుగా రూపొందడంతో 'మ్యాడ్ స్క్వేర్' మూవీ పై మొదటి నుండి తెలుగు ప్రేక్షకుల మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఆ అంచనాలకు తగినట్లుగా ముగ్గురు హీరోలు తమ టాలెంట్ తో మంచి టాక్ తెచ్చుకున్నారు. ముఖ్యంగా లడ్డు యాక్టింగ్, కామెడీ టైమింగ్ బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్ సక్సెస్ మీట్‌కి రావడం కూడా ఈ మూవీకి కొంత హెల్ప్ అయింది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో రన్‌ని దాదాపు కంప్లీట్ చేసుకోవచ్చింది. దీంతో తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నది. ఈ చిత్రం ఈ ఏప్రిల్ 25 నుంచి అలరించేందుకు వచ్చేస్తుంది అని తెలుస్తుంది. అయితే పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టు టాక్.

# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు

**అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం**



టాకీస్: సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా -ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది.

# అనుష్క,ప్రభాస్‌ల జంట ఫోటోలు

**ఏఐతో రూపొందించినట్లు ప్రచారం**



టాకీస్: ప్రభాస్- అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు- వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరలయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది.

ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు.

# శ్రీవారిని దర్శించుకున్న సమంత



టాకీస్: స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు- చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.

# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

**దానిపై అంతగా ఆసక్తి కూడా లేదు**

**థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో నటి త్రిష కామెంట్స్**



టాకీస్: నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.